*ప్లీస్ స్క్రోల్ &కవర్*

మా జీవితాల్లో వెలుగులు నింపారు....

# మీ రుణం తీర్చుకోలేం

#ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం

#మేము అడిగింది నేరుగా జీతాలు ఇవ్వమనడం వరకే

#క్రమబద్దీకరణ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మానావియ దృక్పదాన్ని చాటుకున్నారు

#మంత్రి జగదీష్ రెడ్డి ని కలసి కృతజ్ఞతలు తెలిపిన ఆర్టిజన్లు

#ఆర్టిజన్ల ఉద్యోగ సంఘాల అద్వర్యంలో మంత్రి జగదీష్ రెడ్డికి సన్మానం

#ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞ తలు

మాజీవితాల్లో వెలుగులు నింపిన తెలంగాణా ప్రభుత్వం రుణం తీర్చుకోలేనిదని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లు పేర్కొన్నారు

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న 20,903 మంది ఆర్టిజన్లను క్రమబద్దీకరిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని సమర్ది స్తూ రాష్ట్ర హైకోర్టు మంగళవారం తీర్పునిచ్చిన విషయం విదితమే .

ఈ క్రమంలో ఆర్టిజన్లు బుధవారం సాయంత్రం రాష్ట్ర విద్యుత్ మరియు యస్ సి అభివృద్ధి శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు.

తమ ఉద్యోగాలను క్రమబద్దీకరిస్తూ ఉత్తర్వులు వెలువడి నందుకు గాను మంత్రి జగదీష్ రెడ్డి ని ఆర్టిజన్లఉద్యోగ సంఘాలు పెద్ద ఎత్తున సన్మానించాయి.

ఈ సందర్బంగా వారు మంత్రి జగదీష్ రెడ్డి తో మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న తమకు ఏజెన్సీల నుండి కాకుండా నేరుగా జీతాలు చెల్లించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ను

డిమాండ్ చేస్తే అందుకు ఆయన పెద్దమనసుతో స్పందించి కేవలం నేరుగా జీతాలు ఇవ్వడమే కాకుండా ఏకంగా తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించడం చారిత్రాత్మక నిర్ణయంగా వారు అభివర్ణించారు.

అటువంటి నిర్ణయాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు సంబంధిత శాఖామంత్రి గా ఉన్న మీకు ఎప్పటికి రుణపడి ఉంటామని వారు చెప్పారు .

అయితే కొందరు మా ఉద్యోగాల క్రమబద్ధీకరణను సవాల్ చేస్తూ కోర్టు గడప దొక్కినప్పటికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు డిస్కీమ్ ల యజామాన్యాలు మా వెంట నిలబడడం చరిత్రలోనే మర్చిపోలేని మధురానుబూతులను మిగిల్చిందని వారు అభిప్రాయ పడ్డారు

వాస్తవానికి 2016 డిసెంబర్ 4 న మా ఉద్యోగాలను క్రమబద్దీకరిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ప్రగతి భవన్ లో  ప్రకటించడంతో 2017 జులై 29 న క్రమబద్దీకరణ ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు .

అయితే కొందరు కోర్టుకు వెళ్లడంతో కొంత జాప్యం జరిగినప్పటికీ అంతిమంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ దృక్పథంతో తీసుకున్న నిర్ణయాన్ని అడ్డుకోవడం సరికాదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పునివ్వడంతో కధ సుకాంతం అయిందని వారు మంత్రి జగదీష్ రెడ్డికి వివరించారు

ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు శ్రీధర్ గౌడ్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

- Kanchanapally Ramesh Babu